సమస్యలు గాలికొదిలి.. విదేశీ పర్యటనలా!

• బండ్ల, బంగ్లా నాయకులకు ప్రజలంటే చిన్నచూపు • రాష్ట్రాన్ని అసమర్థ ముఖ్యమంత్రి పాలిస్తున్నడు • బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజయకుమార్

గద్వాల, నవంబర్ 5: మంత్రి జూపల్లి, ఇతర ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలు గాలికొదిలేసి ప్రభుత్వ సొమ్ముతో విదేశీ పర్యటనలు చేయడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కురువ విజయ్‌కుమార్ మండిపడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటే అవేవీ పట్టనట్లు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రితోపాటు ఎమ్మెల్యేలు విదేశీ టూర్ల పేరిట ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. మంత్రి జూపల్లి తన బలం చూపించుకోవడానికి విదేశీ పర్యటనకు వెళ్లినట్లు ఉందన్నారు. వీరికి ప్రజా సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. పర్యాటక శాఖ మంత్రిగా జూపల్లి లండన్ పర్యటనకు వెళ్లవచ్చు.. అయితే ఎమ్మెల్యేలను ఎందుకు తీసుకెళ్లాడో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే సోదరులు బాలిక మృతికి కారణమైతే కనీసం ఎమ్మెల్యే, మంత్రి ఆ కుటుంబాన్ని పరామర్శించక పోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే జల్సాలు చేయడానికి పార్టీ మారినట్లు ఉందన్నారు. గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో ఉన్నాడా లేక బీఆర్ఎస్‌లో ఉన్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి మోసకారులను తిరిగి పార్టీలోకి చేర్చుకోవద్దని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. బండ్ల, బంగ్లా నాయకులకు ప్రజలంటే చులకన అని ఆరోపించారు. వారి స్వార్థం కోసం ఎవరినైనా బలి పశువులను చేస్తారని.. గతంలో బండ్ల రాజశేఖర్‌రెడ్డి పొలంలో పని చేస్తున్న మక్త తండాకు చెందిన వెంకట్రామ్ తండ్రి ధరూర్ చెరువులో పడి అనుమానాస్పందగా మృతి చెందితే బయటకు పొక్కకుండా చూశారన్నారు. వీరి అవినీతి అక్రమాలపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రాజేశ్వరి మృతిపై ఎమ్మెల్యే స్పందించకపోతే మిమ్మల్ని అనుమానించాల్సి ఉంటుందని ఎమ్మెల్యేను ఉద్దేశించి చెప్పారు. జూపల్లి తనకు ఆర్థిక లబ్ధి చేకూరితేనే ఎక్కడికైనా వస్తారని లేకుంటే రారన్నారు. ప్రతిదానికి ఓ రేటు ఇక్కడి పాలకులు నిర్ణయించారని ఆరోపించారు. తమ అక్రమ ఆస్తులు, పెన్షన్లు నుంచి తప్పించుకోవడానికి ఎమ్మెల్యే పార్టీ మారారన్నారు. రాజోళి మండలం పెద్దధన్వాడలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును రైతులు, ప్రజలు వ్యతిరేకిస్తుంటే మంత్రి స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇక్కడి పాలకుల పాలనపై జడ్జికే అనుమానం వచ్చి కేసులు నమోదు చేయమని చెప్పారంటే.. ఇక్కడ ఏపాటి అవినీతి జరుగుతుందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రాన్ని అసమర్థ ముఖ్యమంత్రి పాలిస్తున్నాడని.. పాలన చేతకాక నిర్బంధాలు చేస్తున్నాడన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌ను ఎమ్మెల్యే వెంటనే ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కుర్వ పల్లయ్య, మల్లికార్జున, దానం, భీమన్న, మత్తాలి, రాము, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్

ప్రజలకు హానీ చేసే పరిశ్రమలను అడ్డుకుంటాం..

రాజోళి, నవంబర్ 5 : ప్రజల ప్రాణాలను హరిస్తూ, పచ్చటి పంట పొలాలను పాడు చేసే ఇథనాల్ పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పెద్దధన్వాడలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ స్థలాలను బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయకపోతే బీఆర్ఎస్ తరపున ప్రజలకు అండగా ఉంటూ నిరసనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పల్లయ్య, నారాయణ, అలెగ్జాండర్, చిన్నయ్య, భద్రయ్య, వెంకటేశ్, మధు, ఈదన్న, శ్రీను, వీరన్న, రైతులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలందించాలి

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఏఎస్పీ, డీఎస్పీ

• డీజీపీ జితేంద్ర

వనపర్తి టౌన్, నవంబర్ 5: ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని డీజీపీ జితేంద్ర సూచించారు. మంగళవారం డీజీపీ కార్యాలయం నుంచి పోలీస్ ఉన్నతాధికారులు, కమిషనర్లు, ఎస్పీలతో వీసీ ద్వారా నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకను గుణంగా పోలీస్ శాఖ సేవలందించి మన్ననలు పొందాలన్నారు. నేరాల నియంత్రణకు దృష్టిసారించి శాంతి భద్రత పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేయాలన్నారు. సాంకేతిక పరమైన సంస్కరణలతో సమర్థవంతమైన సేవలందించాలని సూచించారు. సమావేశంలో ఎస్సై రవిప్రకాశ్, కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

చిన్నారులను గుంటిపల్లి పాఠశాలలో చేర్పించిన జడ్జి కవితాదేవి

• జిల్లా జడ్జి గంటా కవితాదేవి

గద్వాల రూరల్, నవంబర్ 5: బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా జడ్జి గంటా కవితాదేవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుంటిపల్లి, రేకులపల్లిలో బాల కార్మిక వ్యవస్థను నియంత్రించేందుకు పత్తి, మిరప పొలాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. పర్యటనలో భాగంగా పంట పొలాల్లో చిన్నారులను గుర్తించి గుంటిపల్లి ఎంపీపీఎస్‌లో చేర్పించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అడ్వకేట్ రాజేందర్, గద్వాల రూరల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

మల్దకల్, నవంబర్ 5 : విద్యార్థులకు గుర్తు తెలియని వ్యక్తులు ఏదైనా వస్తువు ఇస్తే తీసుకోకూడదని, అందులో డ్రగ్స్ ఉండొచ్చని.. అలాంటి వాటికి చాలా దూరంగా ఉండాలని జడ్జి గంటా కవితాదేవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అమరవాయి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులను ప్రశంసించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం నరేశ్, ఉపాధ్యాయులు విష్ణు, సుమలత, అనిత పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి

నిరుద్యోగ సదస్సులో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

• డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

అయిజ, నవంబర్ 5 : రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సర్కారు ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ క్రమంలోనే ప్రభుత్వ సహకారంతో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అలంపూర్ నియోజకర్గంలోని యువత వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్‌చైర్మన్ కుమార్, ఎంఎస్ఎంఈ కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనాలకే సింగిల్ విండోలు

• డీసీసీబీ డిప్యూటీ జనరల్ మేనేజర్ దమయంతి

అయిజ సింగిల్ విండో సూపర్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న దమయంతి

అయిజ, నవంబర్ 5 : రైతులు, ప్రజల ప్రయోజనాల కోసమే సింగిల్ విండోలు సంపూర్ణ సహకారాలు అందిస్తాయని డీసీసీబీ డిప్యూటీ జనరల్ మేనేజర్ దమయంతి అన్నారు. క్షేత్రస్థాయి తనిఖీలో భాగంగా మంగళవారం అయిజలోని సింగిల్ విండోను ఆమె సందర్శించారు. సింగిల్ విండోలు రైతులు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ రకాల వ్యాపారాలతో ఆర్థికంగా ఎదుగుతున్నాయన్నారు. అయిజ సింగిల్ విండోలో రుణాలతోపాటు రసాయనిక, ఫర్టిలైజర్ ఎరువులతోపాటు సూపర్ మార్కెట్‌ను నెలకొల్పి సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు అందించి ఆర్థికంగా బలోపేతమవుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, డీసీసీబీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రమేశ్, గద్వాల బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు, సూపర్ వైజర్ రవికుమార్, సిబ్బంది జీవన్, భీమార్జున్‌రెడ్డి, రాజు, శిరీష, లావణ్య, శారద, లక్ష్మి, దీప్తి పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఏఈవోల నిరసన

వీపనగండ్లలో నిరసన వ్యక్తం చేస్తున్న ఏఈవోలు

వీపనగండ్ల, నవంబర్ 5: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే పథకంలో సంబంధిత ఉన్న తాధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని ఏఈవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక రైతు పథకాలను చిత్త శుద్ధితో అమలు చేసినప్పటికీ తమ సమస్యలపై ప్రదర్శిస్తున్న ఉన్నతాధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 58మంది ఏఈవోలను నిర్దాక్షిణంగా సస్పెన్షన్ చేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు రజిత, జితేందర్, మోహన్‌రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు మినహాయింపు ఇవ్వాలి

గద్వాల టౌన్, నవంబర్ 5: సమగ్ర కుటుంబ సర్వేలో ఆశ కార్యకర్తలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో సిద్ధప్పకు మంగళవారం ఆశ కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించడంలో ఇప్పటికే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సర్వేకు తమను నియమించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్వే పేరుతో అదనపు భారం మోపడం న్యాయం కాదన్నారు. అధికారులు స్పందించి తమ గోడును వినాలని కోరారు. కార్యక్రమంలో ఆశకార్యకర్తల యూనియన్ అధ్యక్షురాలు సునీత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో పొరపాట్లకు తావుండొద్దు

• జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

ఇంజినీర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్ 5: వానకాలం 2024-25 ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చేపట్టాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఈసారి సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500బోనస్ ప్రకటించినందున దొడ్డు, సన్నరకం ధాన్యం కలువకుండా వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సన్నరకం ధాన్యాన్ని గుర్తించే యంత్రంపై అవగాహన కల్పించారు. పొట్టు తీసిన తర్వాత గింజ పొడవు 6మిమీ కంటే తక్కువ, వెడల్పు 2మి.మీ కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా టీపీటీ ద్వారా సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. జిల్లాలో పండించిన ధాన్యం సేకరణకు మొత్తం 59 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం వరి పంటకు మద్దతు ధర పోస్టర్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, డీఎస్‌వో స్వామికుమార్, మేనేజర్ విమల, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, ఎల్డీఎం అయ్యప్పరెడ్డి, వ్యవసాయ శాఖఅధికారి సక్రియనాయక్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

గట్టు, నవంబర్ 5: భారత్‌మాల రోడ్డు నిర్మాణంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి తప్పెట్లమొర్సు, ఆరగిద్ద ప్రాంతాల్లో నిర్మిస్తున్న రోడ్డు పనులను మంగళవారం పరిశీలించారు. హైవే అథారిటీ అధికారులు రోడ్డు నిర్మాణపు ప్రాంతం, భూముల వివరాలను మ్యాపింగ్ ద్వారా చూయించారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడారు. పొలాలకు సంబంధించిన సర్వీస్ రోడ్లు, కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ సరితా రాణి, ఎన్‌హెచ్ఐఐ ఇంజినీర్ సురేందర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

వడ్డేపల్లి, నవంబర్ 5 : ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, జగన్ గౌడ్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. అలంపూర్, వడ్డేపల్లి, అయిజ మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు లేక పోవడంతో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని, సమస్యను పరిష్కరించాలని కోరారు. త్వరలో మున్సిపల్ కమిషనర్లను ఏర్పాటు చేస్తామని, అలాగే అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 5 : ఎర్రవల్లి మండలంలోని బీవీరావుపేట గ్రామానికి చెందిన షాలిమియా కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజేయుడు మంగళవారం కర్నూల్‌లో షాలిమియా ఆపరేషన్ కోసం రూ.5లక్షల ఎల్‌వోసీని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవనాయుడు, కుమ్మరిరాముడు, అంజి ఉన్నారు.

'సీసీ రోడ్డు పనులకే ఇసుక'

అయిజ, నవంబర్ 5 : మున్సిపాలిటీకి చెందిన ట్రాక్టర్ ఇసుకతో చైర్మన్ ఇంటి సమీపంలో ఉన్నదని సోషల్ మీడియాలో వార్త చక్కర్లు కొట్టింది. దీనికి మున్సిపల్ చైర్మన్ దేవన్న, కమిషనర్ రాజయ్య స్పందించారు. ఎస్సీ కాలనీలోని చర్చి ఎదుట సీసీ రోడ్డు గుంతలమయంగా మారగా.. వాటిని పూడ్చేందుకు ఓ కాంట్రాక్టర్ నుంచి ఇసుక, కంకరను ట్రాక్టర్‌లో తరలించినట్లు తెలిపారు.

తేమపేరుతో మోసం చేయొద్దు

ఆత్మకూర్, నవంబర్ 5: రైతుల నుంచి వరి ధాన్యంలో కొనుగోలు చేసేటప్పుడు తేమశాతం ఎక్కువగా ఉందంటూ తరుగు పేరుతో తూకాల్లో మోసాలకు పాల్పడితే కమీషన్ ఏజెంట్ల లైసెన్సులను రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వనపర్తి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం ఆయన సివిల్ సప్లయ్ జిల్లా అధికారి విశ్వనాథ్‌తో కలిసి ఆత్మకూర్ తాసీల్దార్ కార్యాయాన్ని సందర్శించారు. అనంతరం సివిల్ సప్లయ్ గోదాం, మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. యనవెంట ఆత్మకూర్ తాసీల్దార్ షేక్‌చంద్‌పాషా, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

చోరీ కేసులో వ్యక్తికి రిమాండ్

వనపర్తి టౌన్, నవంబర్ 5: జిల్లా కేంద్రంలో ఓ దొంగతనం కేసులో వ్యక్తిని రిమాండ్ చేసినట్లు పట్టణ ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. వనపర్తి జిల్లాకు చెందిన రోహన్ లారీ మార్కెట్‌యార్డులో చోరీకి గురైంది. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. గోపాల్‌పేట రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎద్దుల హుస్సేన్ లారీని తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

నకిలీ ఎరువులు విక్రయిస్తే చర్యలు

అమరచింత, నవంబర్ 5: ఎరువుల దుకాణాల్లో కమీషన్ల కోసం కక్కుర్తి పడి రైతులకు అనుమతి లేని నకిలీ ఎరువులను విక్రయిస్తే లైసెన్స్‌ను రద్దు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీఏవో గోవింద్‌నాయక్ హెచ్చరించారు. మంగళవారం ఏవో అరవిందతో కలిసి మండలంలోని వివిధ గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, పీవోపీ మిషన్లు పరిశీలించారు. అనంతరం వ్యవసాయ పొలాలను పరిశీలించి పంటను పూర్తిగా అరబెట్టిన తర్వాతనే కోతలు మొదలు పెట్టాలని, అప్పుడే పంటలో తేమ శాతం పూర్తిగా తగ్గిపోయి పంటకు మద్దతు ధర వస్తుందని సూచించారు.

కాలుష్య నివారణకు సహకరించాలి

ఆత్మకూర్, నవంబర్ 5: పరిసరాలు శుభ్రంగా ఉంటేనే కాలుష్య నివారణ సాధ్యమవుతుందని.. ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించి ప్రతి ఒక్కరూ కాలుష్య నివారణకు సహకరించాలని ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి, కమిషనర్ శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పదో వార్డులో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా శ్రీవాణి పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

బ్లాక్‌లవారీగా కుటుంబాల జాబితాను రూపొందించాలి

• వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వనపర్తి టౌన్, నవంబర్ 5: ఇంటింటి సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్ బ్లాక్‌ల వారీగా కుటుంబాల జాబితాను రూపొందించుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో సమగ్ర కుటుంబ సర్వేపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి ఎన్యుమరేటర్ తమ ఉత్పర్వు కాపీని తీసుకొని కేటాయించిన ఏరియాలను పరిశీలించి బ్లాక్‌లుగా విభజించుకోవాలన్నారు. ఎవరైనా శిక్షణ పొందని ఎన్యుమరేటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు. 9నుంచి సర్వే ప్రారంభమవుతున్నదని, 6నుంచి 8లోగా బ్లాక్‌ల్లో కుటుంబ జాబితాను సిద్ధం చేసి ప్రతిఇంటిపై సమాచార స్టిక్కర్‌ను అతికించాలన్నారు. గ్రామాల్లో కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన మెటీరియల్‌ను అందజేయాలని ఆదేశించారు.

పొరపాట్లకు ఆస్కారం ఉండొద్దు

ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎఫ్ఎక్యూ నిబంధనను పాటించాలన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కవర్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. సన్న, దొడ్డు రకం వడ్లకు వేర్వేరుగా కేంద్రాల వివరాల బ్యానర్లను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, పీడీ ఉమాదేవి తదితరులు ఉన్నారు.

పెండింగ్ డీఏలు చెలించాలి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వనపర్తి టౌన్, నవంబర్ 5: పెండింగ్ డీఏలు, బిల్లులు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తపస్ సంఘం జిల్లా అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు అందజేశారు. కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, కేశవులు, అరవింద్‌రెడ్డి రాఘవేంద్రాచారి, భాస్కర్, ఈశ్వర్, రవికుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

గారడీ మాటలతో ఘరానా మోసం

ధరూరు, నవంబర్ 5 : వ్యాపారస్తులను నమ్మించి సరుకులు కొనుగోలు చేస్తున్నట్లు నమ్మించి వారిని మోసం చేసి డబ్బులతో ఉడాయించిన ఘటన మండలకేంద్రంలో చోటుచేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం మండల కేంద్రంలో ఓ యువకుడు ముందుగా చికెన్‌షాప్ దగ్గరకు వెళ్లి 10 కేజీల చికెన్‌ప్రై చేయమని ఆర్డర్ ఇచ్చాడు. అదే క్రమంలో వైన్‌షాప్ దగ్గర మందులు తెచ్చుకోవాలి. రూ.4100 నగదు కావాలి నేను మీకు ఫోన్‌పే చేస్తానని చెప్పి చికెన్‌షాప్ నిర్వాహకుడితో డబ్బులు తీసుకొని అక్కడి నుంచి తిన్నగా జారుకున్నాడు. అనంతరం ఓ సిమెంట్ షాపు వద్ద 16 సంచుల సిమెంట్ కావాలి నాది ధరూరే మా ఇంటి దగ్గర పని జరుగుతున్నది. నిన్న మా డాడీ ఏడు సంచుల సిమెంట్ ఉద్దెర తీసుకెళ్లాడు. ఇప్పుడు కూడా మళ్లీ 16 సంచులు తెమ్మన్నాడని, అదేవిధంగా మేస్త్రీలకు బట్వాడ ఇవ్వాలంటూ రూ.10వేలు కూడా తీసుకురమ్మన్నాడు ఇంటికి వెళ్లిన తర్వాత రిక్షా అబ్బాయితో పంపిస్తామని చెప్పి రూ.పదివేలు తీసుకొని రిక్షాలో సిమెంట్ వేసేలోపే అక్కడి నుంచి పరారయ్యాడు. అరగంటలోనే ఇద్దరిని బురిడీ కొట్టించి ఘరానా మోసానికి పాల్పడిన విషయం తెలిసి అందరూ ఆశ్చర్యపోయారు. వెంటనే తేరుకొని సీసీ ఫుటేజీలు పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై ఎస్సై అబ్దుల్‌షుకూర్ ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సద్వినియోగం చేసుకోవాలి

గద్వాలటౌన్, నవంబర్ 5: యోగా శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో పతంజలి యోగా పీఠం ఆధ్వర్యంలో ఈనెల 5నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఉచిత యోగా శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యోగాతో ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని, యోగా శిక్షకులు చెప్పే సూత్రాలు, సలహాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు దేవదాస్, వెంకటరమణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మానవత్వ విలువలతో కూడిన వృత్తి

• వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సునందిని

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్ సునందిని

వనపర్తి టౌన్, నవంబర్ 5: మానవత్వ విలువలతో కూడిన వృత్తి వైద్య వృత్తి అని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సునందిని పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులకు కళాశాల బోధనా సిబ్బంది పరిచయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీతో వైద్య వృత్తిని అభ్యసించి భవిష్యత్‌లో మానవత్వ విలువలు కల్పనత్వం, వైద్య వృత్తిలో నిష్ణాతులవ్వాలని ఆకాంక్షించారు. అహ్లాదకర వాతావరణంలో వనపర్తి వైద్యకళాశాల ఉన్నదని ఇక్కడ సీట్లు రావడం అదృష్టంగా భావించాల